# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 194
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
మే 02, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి



8లో..

- వారి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది
- శాయంపేటలో కొండా లక్ష్మణ్ విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తా..
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## ఫైనాన్స్ వేధింపులకు 'చెక్'

- పిల్లలు, మహిళల ఎదుట బెదిరింపులకు బ్రేక్
- శారీరక, మానసిక హింసలపై కొరడా
- రుణ గ్రహీతలకు రక్షణ
- హనుమకొండ మూడో అదనపు కోర్టు ఆదేశం
- లోన్ యాప్స్, క్రెడిట్ కార్డ్స్, వ్యక్తిగత, హౌజింగ్ రుణగ్రహీతలకు ఊరట



వివరాలు2లో..

గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఫైనాన్స్ కంపెనీల వేధింపులకు హనుమకొండ మూడో అదనపు కోర్టు చెక్ పెట్టింది. ప్రస్తుత అవసరాల రిత్యా లోన్ యాప్స్, క్రెడిట్ కార్డ్స్, వ్యక్తిగత, హౌసింగ్ రుణాల పేరిట వివిధ ఫైనాన్స్ సంస్థలనుంచి చాలా మంది రుణాలు పొందుతున్నారు. అయితే ఆర్థిక పరిస్థితి క్షీణించడంతో కొందరు లోన్ డబ్బులు చెల్లించడంలో వెనుకబడుతున్నారు. దీంతో డబ్బులు వసూలు చేసేందుకు వస్తున్న రికవరీ ఏజెంట్ల తీరు అభ్యంతరకరంగా మారుతోంది. వారి ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఇలా పుట్టగొడుగుల్లా వెలిసిన ఫైనాన్స్ కంపెనీల వేధింపులకు న్యాయమూర్తి ప్రియాంక సిరిసిల్ల చెక్ పెట్టారు. స్వయంగా హనుమకొండ మూడో అదనపు కోర్టు ఈ అంశంపై బాధితులకు రక్షణ కల్పించి దాడులకు పాల్పడేవారిపై కొరడా ఝులిపించారు. రికవరీ ఏజెంట్లకు షాక్ ఇస్తూ..పిల్లలు, మహిళల ముందే కొనసాగుతున్న బెదిరింపులకు బ్రేక్ వేశారు. రుణ గ్రహీతలకు రక్షణ కల్పించడమే కాక.. వారిని శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేయడం నిలిపివేయాలంటూ ఆదేశాలు ఇవ్వడం విశేషం. ఈ సందర్భంగా వివిధ బకాయిదారులకు ఊరట లభించింది.

–వరంగల్ వాయిస్, హనుమకొండ


SSC - 2025 ఫలితాలలో టాప్ ప్లేస్‌లో నిలిచిన .. షైన్ ...

588/600 B.ADITYA DEEKSHITH H.T.No. 2512108733
580/600 P.GNANADEEP H.T.No. 2512108417
579/600 P.HASINI H.T.No. 2512108671
579/600 D.MANIKANTA H.T.No. 2512108637
579/600 RIMSHA ZAINAB H.T.No. 2512108705

578 P.SAI SIRI H.T.No. 2512108813
578 P.AARUSH H.T.No. 2512108741
577 K.MANI CHANDANA H.T.No. 2512104396
576 D.KARTHIKA H.T.No. 2512108427
576 B.THRISHIKA PATEL H.T.No. 2512108415
575 B.SAMPREETH H.T.No. 2512108877
574 Y.SIRISHMA H.T.No. 2512104497
574 N.THEEKSHANA H.T.No. 2512108605
574 CH.RAJESH H.T.No. 2512102718
574 L.HARSHAVARDHAN H.T.No. 2512108507
573 S.LASYA SREE H.T.No. 2512104605
572 K.SRI CHANDANA H.T.No. 2512108975
571 D.DEEKSHA H.T.No. 2512104637
571 N.HASINI H.T.No. 2512102600
570 D.SRI AKSHITHA H.T.No. 2512108987
570 G.RAJENDRA H.T.No. 2512104503
570 B.SAI SIDDHARTHA REDDY H.T.No. 2512104300
569 SK ATA UR REHMAN H.T.No. 2512108857
569 P.ALEKHYA H.T.No. 2512101651
569 G.NITHIN H.T.No. 2512108439
569 K.DURGA PRASAD H.T.No. 2512108749
569 B.NAVADEEP NISCHAL H.T.No. 2512108471
568 L.NAVYATHA H.T.No. 2512102678
567 Y.TEJASRI H.T.No. 2512102770
567 D.SAI PRITI REDDY H.T.No. 2512104591
567 B.ABHIRAM H.T.No. 2512101466
567 G.ANUSREE H.T.No. 2512108897
567 CH.HASINI H.T.No. 2512108719
567 P.MOKSHITH H.T.No. 2512103528
566 V.KOUSHIK H.T.No. 2512104995
566 P.AKSHITHA H.T.No. 2512104597
566 V.NAVANEETHA H.T.No. 2512108587
565 M.NIHARIKA H.T.No. 2512108817
565 N.SREEJA H.T.No. 2512108765
565 K.HAMSINI H.T.No. 2512104320
564 B.RAHUL H.T.No. 2512103398
564 T.SHREYA H.T.No. 2512104937
564 B.SHRAVIKA H.T.No. 2512108713
564 G.SAI HARSHA H.T.No. 251210430
563 P.SUNNIHITH H.T.No. 2512104338
563 M.TEJASRI H.T.No. 2512101284
562 M.KARTHIKA H.T.No. 2512108753
562 P.MAITHREYA H.T.No. 2512108701
562 V.B.KOUNDINYA H.T.No. 2512108943
561 R.ASHISH H.T.No. 2512104386
560 T.RONITH H.T.No. 2512108767
560 M.VARSHITH H.T.No. 2512101406
560 G.VASHIKAR H.T.No. 2512108965
560 G.SRIVATSAVA RAO H.T.No. 2512108677
560 S.SANVITHA H.T.No. 2512108665
560 U.SANJANA H.T.No. 2512108545

TOTAL STUDENTS APPEARED - 626

| | |
|---|---|
| 580+ | 02 Students |
| 570+ | 23 Students |
| 560+ | 53 Students |
| 550+ | 92 Students |
| 500+ | 371 Students |

SUBJECTWISE A1 GRADES

| | |
|---|---|
| Telugu | 155 |
| Hindi | 109 |
| English | 299 |
| Maths | 242 |
| Science | 217 |
| Social | 154 |

IPE 2024-25 STATE RANKS

| I - MPC | II - MPC | I - B.PC | II - B.P.C |
|---|---|---|---|
| 468/470 | 992/1000 | 437/440 | 991/1000 |

ADMISSION OPEN 2025-2026

SHINE GROUP OF SCHOOLS JUNIOR COLLEGES
HANUMAKONDA | WARANGAL | KHAMMAM | JANGOAN | BHUPALAPALLY



Mugula Kumar Yadav
Chairman
Shine Group of Institutions

# ఫైనాన్స్ వేధింపులకు చెక్

- పిల్లలు, మహిళల ఎదుట బెదిరింపులకు బ్రేక్
- శారీరక, మానసిక హింసలపై కొరడా
- రుణ గ్రహీతలకు రక్షణ
- హనుమకొండ మూడో అదనపు కోర్టు ఆదేశం
- లోన్ యాప్స్, క్రెడిట్ కార్డ్స్, వ్యక్తిగత, హౌజింగ్ రుణగ్రహీతలకు ఊరట



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అక్రమార్జనే లక్ష్యంగా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఫైనాన్స్ కంపెనీల వేధింపులకు తాజాగా చెక్ పడింది.. స్వయంగా హనుమకొండ మూడో అదనపు కోర్టు ఈ అంశంపై బాధితులకు రక్షణ కల్పించి దాడులకు పాల్పడేవారిపై కొరడా ఝులిపించింది. రుణ గ్రహీతలకు రక్షణ కల్పించడంతోపాటు వారిని శారీరక, మానసిక వేధింపులకు గురిచేయడం నిలిపివేయాలని న్యాయమూర్తి ప్రియాంక సిరిసిల్ల ఆదేశారు జారీ చేశారు. దీంతో ఫైనాన్స్ వేధింపులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారికి ఊరట లభించింది.

## ఫైనాన్స్ కంపెనీపై ఆగ్రహం..

అప్పు తీసుకున్నందుకు ఫైనాన్స్ కంపెనీలు ఇష్టానుసారంగా దుర్భాషలాడుతూ, అమాయకుల కుటుంబాలపై వేధింపులకు పాల్పడుతున్న మూడు కంపెనీల మీద హనుమకొండ మూడో అదనపు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక సిరిసిల్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంనకు చెందిన బచ్చలకూరి సురేష్ జేఎం హోం లోన్స్, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, కొటక్ మహింద్రా బ్యాంక్ ల నుంచి హోంలోన్, వ్యక్తిగత లోన్, క్రెడిట్ కార్డ్ ఉపయోగించి రుణాలు తీసుకున్నాడు.






## వేధింపులతో తాళలేక..

అయితే బకాయిలు వసూలు చేసే నెపంతో రికవరీ ఏజెంట్లు ఇంట్లోని మహిళలు, చిన్నపిల్లల ఎదుట దుర్భాషలాడుతూ వేధింపులకు పాల్పడడం ఎక్కువైంది. దీంతో ఫైనాన్స్ కంపెనీవారు తన కుటుంబాన్ని రోడ్డు పాలు చేస్తున్నారని, వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తనను, తన కుటుంబాన్ని రక్షించాలని కోరుతూ బచ్చలకూరి సురేష్ కోర్టును ఆశ్రయించాడు.

## మధ్యంతర స్టే..

బాధితుని తరపున న్యాయవాది ఉప్పరి శంకర్ ఫైనాన్స్ కంపెనీలు ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా రికవరీ ఏజెంట్లతో తీవ్రమైన ఒత్తిడి పెడుతున్నాయని, వారి కుటుంబాలకు రక్షణ లేకుండా పోయిందని వాదించారు. ఇలా శారీరక, మానసిక హింసకు గురి చేస్తున్నాయని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను ఆసాంతం విన్న న్యాయమూర్తి ప్రియాంక సిరిసిల్ల ఫైనాన్స్ బ్యాంకులు వేధింపులను నిలిపివేయాలని బాధితుడు బచ్చలకూరి సురేష్ తరపున మధ్యంతర ఉత్తర్వులను జారీ చేశారు. ఫైనాన్స్ కంపెనీలు బాధితులను ఇబ్బంది పెట్టకూడదని, బాధితుల వ్యక్తిగత జీవితంలో, వ్యాపార సంబంధిత విషయాలలో ఎలాంటి ఆటంకాలు కలిగించరాదని మధ్యంతర స్టే ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు పెరిగిపోయిన యాప్ లోన్ల వేధింపుదారులకు, ప్రైవేట్ బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు, క్రెడిట్ కార్డ్స్ జారీ చేసే వారికి షాక్ తగిలేలా చేశాయి.



# టాస్క్‌ఫోర్స్ కొరడా

- పర్వతలాల్ ఐస్ క్రీమ్ డిస్ట్రిబ్యూటర్ పై దాడులు
- రూ.29వేల విలువైన కల్తీ, కాలం చెల్లిన ఐస్ క్రీమ్ ఉత్పత్తుల స్వాధీనం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఫుడ్ సేఫ్టీ విషయంలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న మహా నగరంలోని వ్యాపారస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలనే గట్టి నిర్ణయంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు కొరడ ఝులిపిస్తున్నారు. వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో శుక్రవారం టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ జి.బాబులాల్ తన సిబ్బందితో నమ్తాబాద్ అమర్నాథ్ నడుపుతున్న హనుమకొండ, ఖాజీపేటలోని పర్వతలాల్ ఐస్ క్రీమ్ తయారీ, డిస్ట్రిబ్యూషన్ షాపులో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లతో సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ నియమాలు పాటించకుండ తయారీ, ఎక్స్పైరీ తేదీలు ముద్రించకుండ అమ్మకానికి సిద్ధంగా, పాడైన ఉన్న దాదాపు ఏడు రకాల ఐస్ క్రీమ్ ఉత్పత్తులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.29,050 ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా కాజీపేటలోని విష్ణుపురి కాలని చెందిన ఐస్ క్రీమ్ షాప్ ఓనర్ నమ్తాబాద్ అమర్ నాథ్ అదుపులోకి తీసుకొని తదుపరి చర్యల నిమిత్తం ఫుడ్ సేఫ్టీ అధికారికి అప్పగించడం జరిగింది. ఈ దాడిలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వేణు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షం అన్నధాతకు కష్టం



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** అకాల వర్షాలు రైతులకు అపార నష్టాన్ని మిగిల్చాయి. శుక్రవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి ఈదురుగాలులు తోడవడంతో మామిడి రైతులకు కన్నీరే మిగిలింది. మామిడితోటల్లో కాయలు పూర్తిగా నెలరాలాయి. పెనుగాలులు బీభత్సాన్ని మండలంలోని మానుకోట మామిడి రైతులు కుదేలైపోయారు. పక్వానికి వచ్చిన మామిడిపండు కాస్త నేల రాలిపోగా రైతులు గగ్గోలు పెడుతున్నారు. నేలరాలిన మామిడికాయ ధరలు లేకపోవడంతో రైతన్న పరిస్థితి దయనీయంగా మారింది. ప్రతి సంవత్సరం మామిడి పంట పక్వానికి వచ్చే సమయంలో ఈదురుగాలు బీభత్సంతో మామిడికాయలు రాలిపోతూనే ఉన్నాయి. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. విక్రయానికి తీసుకొచ్చిన ధాన్యం అప్పటి వరకు ఆరబెట్టి ఉండగా



హఠాత్తుగా వర్షం కురవడంతో రైతులు ధాన్యం తడవకుండా ఉండేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. తడిసన వడ్ల ధరపై ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డోర్నకల్ మండలంలో రాత్రి 2 గంటల సమయంలో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. గంట వ్యవధిలోనే 46.2 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈదురుగాలులుతో కూడిన వర్షం రావడంతో వివిధ గ్రామాల్లో రోడ్లపై చెట్లు విరిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గాలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో కరెంట్ స్తంభాలు విరిగి తీగలు తెగిపడి కొన్ని గ్రామాలకు కరెంట్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు కూలిపోవటంలో విద్యుత్ అంతరాయం, రాకపోకలకు ఇబ్బందులు ఏర్పాడ్డాయి. గొల్లచర్ల, హున్యతండ, బొద్రాయితండ, బూరుగుపాడు, ములకలపల్లి, పేరుమండ్ల సంకీస, బంజరా, తోడేళ్ళగూడెం, బలపాల, సీరోల్ గ్రామాలలో తీవ్రనష్టం ఏర్పడింది. డోర్నకల్ పట్టణంలోని పలువురి ఇంటిపై రేకులు ఎగిరిపడ్డాయి. ఇంట్లో ఉన్న విలువైన సామాన్లు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. ప్రభుత్వ స్పందించి బాధితులను ఆదుకోవాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు.



WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, మే 02, 2025

# ఇండ్లు కోల్పోయిన వారిని ఆదుకోవాలి

**◆ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు**



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ని కోరారు. మండల కేంద్రంలో గత ప్రభుత్వం ప్రజల సౌలభ్యం కోసం 33 జిల్లాలను ఏర్పాటు చేయగా పరకాల నియోజకవర్గంలో కొత్తగా నడికూడ మండలాన్ని మాజీ ఎమ్మె ల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మండల కేంద్రానికి 14 గ్రామ పంచాయతీల ప్రజలు రాక పోకలకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డబుల్ రోడ్డు మంజూరు చేశారని తెలిపారు. రోడ్డు వెడల్పులో ఇరువైపులా ఇండ్లు కోల్పోయిన బాధితులకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 66 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయగా, వీరిలో పది మంది ఇండ్లు కట్టుకున్న వారికి డబ్బులు మంజూరయ్యాయన్నారు. మిగతా 55 ఇండ్లు ఆర్థిక పరిస్థితుల వల్ల నిర్మించలేదని, ఇండ్లు నిర్మించుకునే సమయంలో ఎలక్షన్ కోడ్ రావడంతో బిల్లులు మంజూరు కాలేదని తెలిపారు. ప్రభుత్వం మారడం వల్ల వాటిని నిలిపివేశారని, ఇండ్లు కోల్పోయిన బాధితులు అద్దె ఇండ్లలో తలదాచు కుంటున్నారని, మండల అభివృద్ధికి సహకరించి ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అండగా ఉండి, వెంటనే ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మొదటి విడత ఇండ్లు మంజూరు చేసి వారిని ఆదు కోవాలని మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు కోరారు.

# చెరువులో మునిగి ఒకరి మృతి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కార్మికుల దినోత్సవం రోజైన మే డే సందర్భంగా స్నేహితులతో కలిసి విందు చేసేందుకు మహబూబాబాద్ కు చెందిన జాటోత్ భాస్కర్ (35) కంబాలపల్లి గ్రామంలోని చెరువు వద్దకు వెళ్లాడు. విందు అనంతరం, సరదాగా ఈత కొట్టేందుకు చెరువులోకి దిగిన భాస్కర్, ఈత కొడుతూ మధ్యలోకి వెళ్లిపోయి అలసి నీటిలో మునిగిపోయాడు. ఈ సమయంలో అతని స్నేహితులు చెరువు ఒడ్డునకు చేరుకుని దుస్తులు మార్చుకుంటుండటంతో, భాస్కర్ మునిగిపోతున్న విషయం వారికి గమనించేందుకు ఆలస్యమైంది. వెంటనే వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు గజ ఈతగాళ్లు, మరబోటు సహాయంతో భాస్కర్ మృతదేహాన్ని వెలికితీశారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాగా, గత ఏడాది భాస్కర్ తన భార్యను గొంతు కోసి హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అతడికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

# ‘సాఫ్ట్ బాల్’ వేసవి క్రీడా శిక్షణ ప్రారంభం



**వరంగల్ వాయిస్, ఐనవోలు :** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలో ఉన్న ఒంటిమామిడిపల్లి గ్రామంలో, జిల్లా క్రీడా అధికారి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సాఫ్ట్ బాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఈ నెల 1న ప్రారంభమైంది. ఈ శిబిరం ఒంటిమామిడిపల్లిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా మైదానంలో జరుగుతోంది. శుక్రవారం ఉదయం, ఈ శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సదానందం, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి.నవీన్, వైస్ చైర్మన్ జి.రాజు, కమిటీ సభ్యులు ఆనందం, కరుణాకర్, ఇబ్రహీం, రాజ్ కుమార్, సదానందం, రఫీ, రవీందర్, రాజు తదితరులు సందర్శించి పరిశీలించారు. వారు శిబిరాన్ని నడుపుతున్న కోచ్ తాబేటి నాగరాజును అడిగి, శిక్షణ కార్యక్రమం వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోచ్ నాగరాజు మాట్లాడుతూ, సాఫ్ట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయికి ఎదిగిన అనేక మంది విద్య, ఉద్యోగాల్లో మంచి అవకాశాలు పొందినట్లు తెలిపారు. శిక్షణ శిబిరాన్ని పూర్తిగా వినియోగించుకొని, క్రీడాకారులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు, కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ శిబిరం క్రీడాకారుల భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఉంటుందని, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలన్న ఆత్మవిశ్వాసంతో శిక్షణ పొందాలని కోరారు. కోచ్ నాగరాజు అనంతరం మాట్లాడుతూ, ఈ శిక్షణ శిబిరాన్ని ఒంటిమామిడిపల్లికి మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా క్రీడా అధికారి అశోక్, ప్రధానోపాధ్యాయులు ఎం.సదానందం, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నవీన్, ఇతర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ బృందం క్రీడాకారులకు బిస్కెట్లు పంపిణీ చేయగా, ఆశా వర్కర్ శోభ అవసరమైన మెడిసిన్‌ను అందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** మండలంలోని మడిపల్లి గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం సందర్శించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించిన ఆమె రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఒక్కో బస్తా వరికి తరుగు పేరిట రెండు కిలోలు తగ్గిస్తున్నారని ఫిర్యాదు చేయగా, చైర్‌పర్సన్ వెంటనే స్పందించి సంబంధిత ఏపీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. కిలోకు మించి తరుగు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా, ధాన్యం కేంద్రంలో పనిచేస్తున్న హమాలీలు మంచినీటి వసతి, మజ్జిగ ప్యాకెట్లు అందడం లేదని తెలిపారు. దీనిపై కూడా తక్షణమే చర్య తీసుకున్న స్వప్న సదానందం, హమాలీలకు తగిన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, మ్యాకమల్ల అశోక్, మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు రామిడి సూర్యతేజారెడ్డి, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతు కుటుంబానికి గొర్రెలు అందజేత



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన కౌలురైతు గిరబోయిన భిక్షపతి (తండ్రి సమ్మయ్య) అప్పుల బాధతో 2016 మే 17న ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. భూమిని కౌలుకు తీసుకుని పత్తి సాగు చేసిన ఆయనకు పంట దిగుబడి రాకపోవడంతో రూ. 4 లక్షల వరకు అప్పులు చేశారని కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పు తీర్చే మార్గం లేక మానసిక ఒత్తిడిలో భిక్షపతి ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఆయనకు ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. ఈ విషాదకర ఘటనపై రైతు స్వరాజ్య వేదిక స్పందించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించింది. అనంతరం ‘రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ’కు విషయం తెలియజేయగా, ఆ సంస్థ తరఫున ఆర్థిక సహాయంగా రూ. 40,000 విలువైన గొర్రెలను భిక్షపతి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు బి.కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య, జిల్లా నాయకులు కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్యలు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. అదేవిధంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న-సదానందం, డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎగ్గెటి కుమారస్వామి, అంబాల రాజు, మ్యాకమల్ల అశోక్, మంగ అశోక్, రామిడి సూర్య తేజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కులగణనపై కేంద్ర నిర్ణయం హర్షణీయం

**తాటిపాముల వెంకట్రాములు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశవ్యాప్తంగా నిర్వహించబోయే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు స్వాగతించారు. బుధవారం జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. బీసీల తరఫున దశాబ్దాలుగా కొనసాగుతున్న ఉద్యమాలకు ఇది విజయప్రతీక అని పేర్కొన్న వెంకట్రాములు, ఇప్పటికే ఐదు సంవత్సరాల ఆలస్యం జరిగిందని, జనగణన తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కేవలం బీహార్ ఎన్నికల నేపథ్యంలో ప్రకటనలకే పరిమితమవకుండా, కులగణనను నిష్పక్షపాతంగా, సమయానుకూలంగా పూర్తి చేయాలని సూచించారు. వెంకట్రాములు మాట్లాడుతూ కేంద్రంలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ప్రత్యేక కోటా, బీసీల అభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయింపులు గణనీయంగా పెంపు లాంటి డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపిందని గుర్తుచేసిన ఆయన, వాటిని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం బీసీ సంఘాలన్నీ ఐక్యతగా పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసర విజయచందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గం నుండి పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు మాట్లాడుతూ, “గత 60 సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ ఏనాడూ దేశంలో కుల గణన జరిపిన దాఖలాలు లేవు. బీసీల హక్కులను నిర్లక్ష్యం చేయడం, రిజర్వేషన్లను తగ్గించడం కాంగ్రెస్ చరిత్రలో భాగమైపోయాయి. కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు అభివృద్ధి అవకాశాలు కల్పించాలన్నదే బీజేపీ లక్ష్యం” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురజాల శ్రీరామ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, కిసాన్ మోర్చా కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, బయ్య పైడి, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, నాయకులు బోల్లెపల్లి రాజు గౌడ్, మానగాని శంకర్, రవ్వ శివప్రసాద్, రాచర్ల నరేశ్, శ్రీనివాస్ భయ్యా, కుక్కల కుమారస్వామి, మాచర్ల స్వామి, బూర దశరథం, కోరుకొప్పుల ప్రశాంత్, కుక్కమూడి కిరణ్, శానబోయిన రాకేష్, పోగుల యాదగిరి, జక్కుల మహేందర్, ఆవుల సాంబయ్య, టెంకురాల రామారావు, తోట మల్లేశం, బండి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయడం కోసం రైల్వే గూడ్ షెట్ హమాలి కార్మికుల సమావేశం ఎండీ ఐబ్ ఖాన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తుందన్నారు. ఎంతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కార్మికుల ఉరి తాళ్లు బిగిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి కార్మికులకు తీవ్ర నష్టం చేస్తుందని మండిపడ్డారు. హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డును, సంక్షేమ పథకాలు అమలు కాక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రమాద బీమా సౌకర్యం, గుర్తింపు కార్డులు, పని భద్రత లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 50 సంవత్సరాల పైబడిన వారికి పెన్షన్ నెలకు రూ. 9000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, సామాజిక భద్రత చట్టాన్ని తీసుకురావాలని, మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రైల్వే గుడ్ షర్ట్ హమాలి కార్మికులం సమ్మెను విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బావ్ రామస్వామి శంకర్ నారాయణ, రమేష్, వెంకటేష్, మొగిలి, మహేష్ పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ఎస్ఆర్ హైస్కూల్ విజయ భేరి










**వరంగల్ వాయిస్, పరకాల :** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పరకాల ఎస్ఆర్ హైస్కూల్ విజయ భేరి మోగించింది. పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించి, పరిక్ష ఫలితాల్లో మండల స్థాయిలో అత్యధిక మార్కులతో రికార్డు నెలకొల్పింది. టి. హన్సిక చర్వి 600లో 583 మార్కులు, శ్రీ వేదశ్రీ 579, సాత్విక 571, ఎండి. ఫైజెన్ అలీ 570 మార్కులతో పరకాల మండలంలో ప్రథమ స్థానాలను దక్కించుకున్నారు. ఈ అసాధారణ విజయాన్ని పురస్కరించుకొని ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదా రెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, చీఫ్ జోనల్ ఇంచార్జ్ మనోజ్ చౌదరి, ఓజియం లక్ష్మణ్, జోనల్ ఇంచార్జ్ శశిధర్, ప్రిన్సిపాల్ విజయ శ్రీ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# టెన్త్‌లో టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ విద్యార్థినుల ప్రతిభ




**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ హసన్ పర్తి విద్యార్థినులు సత్తా చాటినట్లు ప్రిన్స్ పాల్ పి.సుధాకృష్ణ గురువారం తెలిపారు. ప్రభుత్వం బుధవారం వెల్లడించిన ఫలితాల్లో విద్యార్థినులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు వెల్లడించారు. గత మార్చిలో వార్షిక పరీక్షలు జరుగగా, 71 మంది విద్యార్థినులు హాజరైనట్లు పేర్కొన్నారు. ఇందులో 70మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఎం. సాత్విక 600 మార్కులకు గాను 567, వి. వైష్ణవి 559, జి. నిక్షిత 549, బి. దీపిక 547, వి. మౌనిక 538 మార్కులు సాధించి, ప్రతిభ చాటినట్లు తెలిపారు. పాస్ అయిన విద్యార్థులకు ప్రిన్స్‌పాల్ తోపాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# రేగొండ పోలీసులకు సెల్యూట్..

➲ అర్ధరాత్రి వేళ రోడ్డుపై నేలవాలిన చెట్ల తొలగింపు
➲ సామాజిక స్పృహకు అభినందనల వెల్లువ



**వరంగల్ వాయిస్, రేగొండ :** పోలీసులు కాఠిన్యంలో లాఠీ ఝళిపించడమే కాదు.. అవసరమైన సమయంలో సామాజిక స్పృహను చాటుకుంటున్నారు. ఇందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి రేగొండ మండల ఎస్ఐ ఎన్.సందీప్ కుమార్ నిదర్శనంగా నిలుస్తున్నారు. బుధవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో రవాణాకు తీవ్ర అంతరాయం కలిగించింది. రేగొండ నుంచి భూపాలపల్లి మార్గంలోని కొత్తపల్లి , రామన్నగూడెం క్రాస్ సమీపంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లు విరిగి పడ్డాయి. దీంతో వాహన దారులకు, ప్రయాణికులకు ఇబ్బందిగా మారడంతో సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ సందీప్ కుమార్ ఈ దృశ్యాలను చూసి చలించిపోయారు. చెట్లను తొలగించే బాధ్యత ఇతర శాఖ అధికారులది అయినప్పటికి ఎస్ఐ సందీప్ కుమార్ తానే స్వయంగా తొలగించేందుకు సిద్ధమయ్యారు. స్థానికులు సహకారంతో జేసీబీ సహాయంతో రాత్రి వేళ అని చూడకుండా దగ్గరుండి రోడ్లపై పడిన దాదాపు 15 భారీ చెట్లను పక్కకు తొలగించే చర్యలు తీసుకున్నారు. ఈ మార్గంలో వెళుతున్న వాహనదారులు, ప్రజలు ఎస్ఐ సందీప్ కుమార్ చేస్తున్న సామాజిక స్పృహకు సెల్యూట్ చెప్పారు. శభాష్ సందీప్ అంటూ పలువురు అధికారులు కూడా ప్రశంసించారు. ఎన్ హెచ్ 353సీ ప్రధాన రోడ్లపై ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చెట్లను తొలగించడం పట్ల అభినందనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సాట్ల ప్రవీణ్ ,హోం గార్డ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా నీట్ పరీక్ష

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**వరంగల్ వాయిస్, జనగామ:** ఈ నెల 4న జరగనున్న నీట్–2025 పరీక్షను విజయవంతంగా, కట్టుదిట్టంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని రెండు కేంద్రాల్లో పరీక్ష జరుగుతుందని ఆయన తెలిపారు. ఏబీవీ డిగ్రీ కళాశాల, జనగామ – 504 మంది అభ్యర్థులు, 42 మంది ఇన్విజిలేటర్లు, ఎంజేపీటీ, పెంబర్తి – 78 మంది అభ్యర్థులు, 7 మంది ఇన్విజిలేటర్లు, మొత్తంగా 49 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌లు ఇన్విజిలేటర్లకు రేపు అవగాహన కల్పించి, ఐడీ కార్డులు పంపిణీ చేయాల్సిందిగా సూచించారు. ఈ పరీక్షను ఇతర ప్రవేశ పరీక్షలకన్నా ప్రత్యేకంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, డిజిటల్ పరికరాలు, గడియారాలు, ఆభరణాలు, కర్చీఫ్ వంటి వస్తువులు అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్షా సమయం మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకూ ఉండగా, అభ్యర్థులు మధ్యాహ్నం 1 గంటలోపే పరీక్షా కేంద్రానికి రావాలి. ఉదయం 10 గంటల నుంచి ఫ్రిస్కింగ్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ప్రారంభమవుతుంది. అడ్మిట్ కార్డు, ఐడెంటిటీ కార్డు లేకుండా ఎవరినీ అనుమతించరని తెలిపారు. మధ్యాహ్నం 1.30 కల్లా బయోమెట్రిక్, ఫ్రిస్కింగ్, వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తవ్వాలి. పరీక్షా కేంద్రాలు సీసీ కెమెరా నిఘా కింద ఉండి, ఎన్ టీఏ పర్యవేక్షణలో పరీక్ష నిర్వహించబడుతుంది. మూడు దశల సెక్యూరిటీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు డీసీపీ రవీంద్ర నాయక్ తెలిపారు. ఎన్ టీఏ ఆబ్జర్వర్లు, జిల్లా పరిశీలకులు, పోలీస్ శాఖ సమన్వయంతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆబ్జర్వర్ గౌసియా బేగం, సిటీ కోఆర్డినేటర్ నర్సయ్య, సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్లు రవీందర్ నాయక్, అనిత, ఇతర ఇన్విజిలేటర్లు, డ్యూటీ స్టాఫ్ పాల్గొన్నారు.

# లీగల్ మీడియేషన్ సెంటర్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని రెడ్డిపురం భగత్ సింగ్ నగర్ లో అడ్వకేట్ (మీడియేటర్) పి. ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లీగల్ సర్వీస్ అథారిటీ అఫ్ హైదరాబాద్ జ్యోత్రిలింగాల యూనివర్సల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను శుక్రవారం ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి పట్టాభి రామారావు, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర చుట్టుపక్కల ప్రాంతాలలో భూమి సమస్యలు, ఇతర సమస్యలున్న వారు మీడియేషన్ సెంటర్ ను సంప్రదించవచ్చన్నారు . పోలీస్ స్టేషన్లలో ఎక్కువ సమస్యలు వస్తే ఇక్కడికి పంపించవచ్చని లేదా తప్పనిసరిగా అనుకుంటే కోర్ట్ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చన్నారు. మీడియేషన్ సెంటర్ లో అందరికి న్యాయం జరిగేలా చూడాలని మీడియేషన్ సెంటర్ కు వెళ్తే సమస్యలు పరిస్కారమవుతాయని ప్రజలలో నమ్మకం కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కేయూ ఎస్సై శ్రీకాంత్, మీడియేటర్స్ దివ్య రెడ్డి, యాదగిరి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి హయాంలోనే నిధుల మంజూరు



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** పాలకుర్తి నియోజకవర్గంలో తూర్పు ప్రాంతమైన తొర్రూరులో పెద్ద చెరువు ట్యాంక్ బండ్ పనులు ఇటీవల ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ తదితర కాంగ్రెస్ నాయకులు కట్ట మైసమ్మకు పూజలు నిర్వహించారు. అయితే ఈ పనులు ఎప్పుడు నిధులు మంజూరు అయ్యాయి, వాటి విలువ ఎంత అన్న విషయాలను ప్రజలకు వివరించకుండా ప్రారంభించడం పట్ల బీఆర్ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. వాస్తవానికి ఈ ప్రాజెక్టు కోసం రూ.25 కోట్ల నిధులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్ తో కలిసి టీయూఎఫ్ఐడీ ద్వారా మంజూరు చేయించారని పేర్కొన్నారు. అందులో భాగంగా పెద్ద చెరువు ట్యాంక్ బండ్ కోసం రూ.3.50 కోట్లు కేటాయించబడ్డాయి. ఇప్పుడు అదే పనులను కొత్తదిగా ప్రకటించి ప్రారంభించడంపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎమ్మెల్యే ఎన్ని నిధులు తీసుకొచ్చారన్నది ప్రశ్నార్థకమని వారు అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, ముందే మంజూరైన పనుల్లో పాల కేంద్రం వైపు డివైడర్, మున్సిపల్ ఆడిటోరియం బిల్డింగ్, వంద పడకల ఆసుపత్రి, అరిపిరాల రోడ్డు, కంఠాయపాలెం రోడ్డు తదితర చోట్ల డ్రైనేజీ, సీసీ రోడ్లు ఇంకా పూర్తి కావలసి ఉందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కర్నె నాగరాజు, భూసాని ఉప్పలయ్య, దొనికెన కుమారస్వామి, తూర్పాటి రవి, రావిశెట్టి వెంకన్న, పేర్ల జంపా, గుగులోతు శంకర్, గుంజి రవి, మోటు తదితరులు పాల్గొన్నారు.

5
WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, మే 02, 2025

# వైకల్యం శరీరానికి మాత్రమే.. మనస్సుకు కాదు

- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క
- దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, ములుగు :** వైకల్యం శరీరానికి మాత్రమేనని, మనస్సుకు కాదు అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమ అధికారి కె. శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు. వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు చెందిన నలుగురు దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్లను ఉచితంగా అందజేశారు. రూ. 2 లక్షల విలువ గల ఈ ట్రైసైకిళ్లు — ఇంచర్ల గ్రామానికి చెందిన బళ్ల సంజయ్, కర్లపల్లి గ్రామానికి చెందిన నాగయ్య, పసర గ్రామానికి చెందిన కృష్ణ, కందికట్ల సాంబయ్యలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, దివ్యాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసిపోరని, వారి లోని విభిన్న సామర్థ్యాలను ప్రభుత్వం గుర్తిస్తూ పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్‌లో వారి అర్హతల మేరకు ఉద్యోగావకాశాలను పొందే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా మరిన్ని వినూత్న కార్యక్రమాలు తీసుకొస్తామని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా మాట్లాడుతూ, మంత్రి సీతక్క చొరవతో దివ్యాంగులకు ఈ ట్రైసైకిళ్లు అందించడం గొప్ప విషయం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పదిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఉచిత విద్య

## పేద విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం

## మోషన్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల ప్రకటించిన పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మంచి సువర్ణవకాశం. ఐఐటీ, మెడికల్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్యా సంస్థ అయినా కోటా రాజస్థాన్ మోషన్ ఐఐటీ–జేఈఈ, నీట్ జూనియర్ కళాశాల హనుమకొండలో విద్యార్థులు అడ్మిషన్ పొంది, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విద్యార్థినీ, విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐఐటీ, మెడికల్ సీట్లను సాధించడమే లక్ష్యంగా హనుమకొండలోని నయీంనగర్ లో కోటా రాజస్థాన్ నుంచి ఏర్పడ్డ మోషన్ కాలేజీలో నిష్ణాతులైన అధ్యాపక బృందంతో విద్యార్థినీ, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన జరుగుతుందన్నారు. అదే విధంగా 10వ తరగతిలో మెరిట్ సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించడమే మోషన్ కాలేజీ లక్ష్యమన్నారు. 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మోషన్ కాలేజీలో ఉచితంగా అడ్మిషన్ ఇస్తామని తెలిపారు. 10వ తరగతిలో 560 మార్కులపైన సాధించిన విద్యార్థులకు 100 శాతం ఫీజులో రాయితీ, 540 నుంచి 560 మార్కులు వస్తే 60% శాతం ఫీజులో రాయితీ ఉంటుందని, 520 నుంచి 540 మార్కులు వస్తే 50 శాతం ఫీజులో రాయితీ ఉంటుందని, 500 నుంచి 520 మార్కులు వస్తే 25% శాతం ఫీజులో రాయితీ ఉంటుందని, మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు.

# అవయవ దానం.. అత్యున్నతమైన దానం




**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** అవయవదానానికి ముందుకు రావాలన తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికి పండ్ల అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని మన్నెగూడెంలో ఆరోగ్య మిత్ర ప్రతినిధి సహజ ఆధ్వర్యంలో అవయవదానంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగేశ్వరరావు లతో కలిసి అవయవదానంపై ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించి అవయవదాన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ చనిపోయిన తర్వాత అవయవాలను కాల్చడం ద్వారా బూడిదపాలు, మట్టిలో పాతడం ద్వారా మట్టిపాలు చేయకుండా అవయవ దానం చేసి చిరంజీవులుగా మిగిలిపోవాలని కోరారు. భారతదేశంలో 12లక్షల మంది అంధులు ఇంతవరకు ప్రపంచాన్ని చూడలేక, నేత్ర దాతల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అవనిపై అత్యున్నతమైన దానం అవయవ దానమని, మానవ జన్మకు మహా అవకాశమని, నేత్ర దానంతో అంధుల్లో వెలుగులు, అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షును, దేహ దానంతో భావి వైద్యుల పరిశోధనలకు ఉపయోగ పడవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, నాగేశ్వరరావు, శ్రావణ్, లక్ష్మణ్, దామోదర్, అర్జున్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# కేంద్ర నిర్ణయం అభినందనీయం

## కాంగ్రెస్ జిల్లా నేత సాయిలి ప్రభాకర్



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** కేంద్ర ప్రభుత్వం వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించిన నేపథ్యంలో, జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్రానికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా భారత్ జోడో యాత్రలో పాల్గొని ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారని, అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కులగణన అవసరమని ఆయన స్పష్టంగా చెప్పారు. ఈ ఆలోచనను కేంద్రం స్వీకరించడం గర్వకారణమని ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణలో రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సమగ్ర సామాజిక, ఆర్థిక కుల సర్వే నిర్వహించారని, అందులో బీసీ జనాభా 56 శాతానికి పైగా ఉన్నట్లు తేలిందన్నారు. వారికి రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శాసనసభ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ఆలోచనలతోనే దేశవ్యాప్తంగా కులగణన అంశం చర్చకు వస్తోంది. దీనికోసం ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి మోదీకి, ప్రత్యేకంగా రాహుల్ గాంధీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# పదిలో 'సక్సెస్' ప్రభంజనం

## 578 మార్కులతో అదరగొట్టిన ఆదిత్యరావు

## ప్రసంసించిన పాఠశాల యాజమాన్యం




**వరంగల్ వాయిస్, మడికొండ :** పదో తరగతి ఫలితాల్లో మడికొండలోని సక్సెస్ హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జి.ఆదిత్యరావు 578 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచారు. అదే విధంగా జి.అక్షయరాజ్ 564, కె.సిరి 545, డి.హర్షిత 545 మార్కులు సాధించడపై స్కూల్ కరస్పాండెంట్ పి.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ టాపర్ గా నిలిచిన ఆదిత్యరావుకు పాఠశాల యాజమాన్యం రూ.5వేల చెక్కును అందజేశారు. ఆదిత్యరావు విద్యార్థులందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. చదువుల్లో రాణించిన వారికి స్కూల్ యాజమాన్యం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు ప్రారంభం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లాలో ముదిరాజ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టుల సభ్యత్వాలు నమోదు కార్యక్రమాన్ని వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ బోళ్ల అశోక్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 2200 మంది ముదిరాజ్ జర్నలిస్టులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం ఏర్పాటు చేసినట్లు అశోక్ చెప్పారు. వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగామ, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లోని ముదిరాజ్ జర్నలిస్టులు సభ్యత్వాలు స్వీకరించాలని ఆయన కోరారు. సంఘంగా ముందుకు వెళ్లి సమస్యల సాధనకు కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రాజు ముదిరాజ్, నాగరాజు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగద్గురువుల జయంతి వేడుకలు



**వరంగల్ వాయిస్, జనగామ:** అద్వైత సిద్ధాంతకర్త జగద్గురు ఆదిశంకరాచార్యులు, విశిష్టాద్వైత సిద్ధాంతకర్త భగవత్ రామానుజాచార్యుల జయంతులను పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జగద్గురువుల జయంతి వేడుకలను నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక తత్వవేత్త డాక్టర్ మోహనకృష్ణ భార్గవ ఆధ్వర్యంలో జగద్గురువుల చిత్రపటాలకు విశేష ఆరాధనలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక, ఆధ్యాత్మిక, ధార్మిక చైతన్యానికి జగద్గురువులు ఆదర్శమన్నారు. సాక్షాత్ పరమేశ్వర అంశంగా ఉదయించిన ఆదిశంకరులు యావత్ భారతావని పర్యటించి అవైదిక మతాలను ఖండించి ధర్మస్థాపన చేశారని, చతురమ్నాయ పీఠాలను స్థాపించారని, బ్రహ్మసూత్ర భాష్యాలు వంటి అనేక సద్గ్రంథాలను రచించి అందించారన్నారు. అందరిలోను అనంత విశ్వంలోను ఉన్నది పరమాత్ముడే అనే అద్వైత సిద్ధాంతాన్ని అందించారన్నారు. భగవత్ రామానుజులు ఆదిశేషుడి అంశగా జన్మించి కుల, మత, వర్గ, జాతి బేధం లేకుండా భగవంతుడు అందరివాడు. భగవంతుడి శరణాగతి ముక్తిమార్గంగా విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని, నిమ్న, గిరిజన, దళిత వర్గాలలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపి సమతామూర్తిగా నిలిచారని అన్నారు. ఇరువురు జగద్గురువులుగా నిత్య స్మరణీయులుగా నిలుస్తారని, వారిని ఆరాధించడం, వారు బోధించిన వైదిక, ధార్మిక మార్గంలో నడవడం మనందరికి కర్తవ్యమని అన్నారు. అంతేకాకుండా వారి జీవిత చరిత్రలను పాఠ్యపుస్తకాల్లో బోధించాలని అతిపిన్న వయసులో వారు సాధించిన విజయాలు రాబోయే తరాలకు అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక, ధార్మిక, సామాజిక కార్యకర్త పాల్గొన్నారు.

# కడియంను విమర్శించే నైతిక హక్కు రాజయ్యకు లేదు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి ప్రతీకగా నిలిచిన స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వారు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో కంచనపల్లి సింగిల్ విండో చైర్మన్‌గా మాజీ డైరెక్టర్ జయరాం గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చంద్ర రెడ్డి, జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "రాజయ్య మీరు అభివృద్ధి గురించి చర్చకు సిద్ధమా? మీరు సమయం, స్థలం సూచిస్తే మేము సిద్ధంగా ఉన్నాం. ప్రజలు చూసేలా మీపై చర్చ నిర్వహించుకుందాం. కడియం శ్రీహరిపై విమర్శలు చేయడం మీ స్థాయికి మాత్రమే కాదు, ప్రజల సహనానికి కూడా విరుద్ధం," అని హెచ్చరించారు. అలాగే, "రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రి పదవిని కోల్పోయిన చరిత్ర మీదే. మీరు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పుణ్యంతో ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ, తరువాత మూడుసార్లు ఓడిపోయారు. పార్టీని మాడిపోయే స్థితికి నెట్టిన ఘనత మీదే,"అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజలు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజయ్యను గ్రామాల్లోకి రానివ్వకుండా తిప్పికొడతారని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాపోలు రామ్మూర్తి, మనోహర్, మార్కెట్ డైరెక్టర్ సిద్ధులు, మల్లేశం, తోటకు రమేష్, బాష్మియా, ఈశ్వరయ్య, నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేయాలి



**వరంగల్ వాయిస్, దామెర :** దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన నిర్వహించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దామెర మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఘనంగా పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయచందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.పగడాల కాళీ ప్రసాద్ రావు హాజరై, మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరామ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాపుదాల మధుకర్, నియోజకవర్గ కో కన్వీనర్ మదారపు రతన్ కుమార్, మండలప్రధాన కార్యదర్శి గన్ను సతీష్, దళిత మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సుధాకర్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గంకిడి బుచ్చిరెడ్డి, బీజేవైఎం జిల్లా కోశాధికారి సూర చందర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పెంచల జగన్, మండల నాయకులు మెరుగు శ్రీనివాస్, బిల్లా రమణా రెడ్డి, చిలువేరు చంద్రకిరణ్, గండు ముఖేష్, సండే సారి సంతోష్ బాబు, కన్నె కొమురయ్య, బత్తుల సుమంత్, మాదారపు సాంబయ్య, నూకల రాజయ్య, శక్తి కేంద్ర ఇంచార్జి ఎక్కలదేవి రమేష్, పెరుక శ్రీనివాస్, కొట్టే రాజు, బూత్ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్, బస్వోజ్ రమేష్, చెక్క సతీష్, మంద మనోజ్, పింది మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు అండగా ప్రభుత్వం

## ■ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు హసన్పర్తి మండల, 1, 2, 55, 56, 65, 66 డివిజన్ల కు సంబందించిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ 37 మంది లబ్దిదారులకు 37లక్షల 3వేల 712 రూపాయల విలువ గల చెక్కులను, 55వ డివిజన్ కు సంబంధించిన 6 మంది లబ్దిదారులకు రూ. 1లక్ష 74వేల 500 రూపాయల విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా నూతన వధూవరులకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించబడిందన్నారు. పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని కేఆర్ నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల,1, 2, 55, 56, 65, 66 డివిజన్ల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఎదురుచూపులు

## తెలంగాణ ప్రభుత్వ స్పష్టతపై ఆశాభావం

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ప్రభుత్వ పథకాలలో కాంట్రాక్టు లేదా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న వేలాది మంది ఉద్యోగులు ఆందోళనకు లోనవుతున్నారు. ఉద్యోగులు తమ వేతనాల చెల్లింపు, ఈపీఎఫ్, ఈఎస్ఐ కాంట్రిబ్యూషన్లను సకాలంలో అకౌంట్లలో జమ చేయడం లేదని, దీనికి ఏజెన్సీల వైఫల్యమే కారణమని తెలిపారు. ఈ ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు నేరుగా ప్రభుత్వం ఓ ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించే విధానం తీసుకురావాలని వారు తరచూ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విధానం ద్వారా దళారీ వ్యవస్థను తొలగించి, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, జీఎస్టీ మినహాయింపులు, వేతనాలలో మెరుగుదల పొందవచ్చని ఉద్యోగులు ఆశిస్తున్నారు. ఇప్పటికే ఔట్ సోర్సింగ్ స్పెషల్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం పలువురు నాయకులు ప్రభుత్వ దృష్టికి లేఖలు, వినతులు సమర్పించారు. ఇటీవల కొన్ని వర్గాల నుంచి కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించిన వార్తలు వెలువడిన నేపథ్యంలో ఉద్యోగులలో ఆశ కలుగుతోంది. అయితే మరోవైపు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను విడతల వారీగా తొలగిస్తున్నారన్న వార్తలు, కొన్ని ముఖ్య పత్రికలలో ప్రచురించబడడంతో ఆందోళన పెరిగింది. ఇందులో ముఖ్యంగా శాశ్వత ఖాళీల భర్తీ కోసం, నియామక తేదీ నాటికి విద్యా అర్హతలు లేని వారు, మెరిట్ ఆధారంగా ఎంపిక కాని వారు తొలగింపుకు గురవుతారన్న అంచనాలు కలుగుతున్నాయి. ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వమే ఈ విధానాన్ని అమలు చేయబోతుందన్న ఊహాగానాలు కలుగుతున్నాయి. ఇక, ఇప్పటికే ఉద్యోగుల వేతనాల నుంచిమినహాయించిన ప్రావిడెంట్ ఫండ్ కాంట్రిబ్యూషన్లు సంబంధిత ఉద్యోగుల ఖాతాల్లో జమ కాకపోవడం, బాధాకరమైన పరిస్థితికి దారి తీసింది. దీంతో, ప్రభుత్వంపై తిరిగి ఒత్తిడి పెరుగుతోంది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ రాష్ట్ర ప్రభుత్వంచే త్వరితగతిన స్పష్టతా ప్రకటన వెలువడాలని ఆశగా ఎదురు చూస్తున్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



**వరంగల్ వాయిస్, దోర్నకల్ :** అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని వారికి నష్టపరిహారం చెల్లించాలని భాజాపా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు షేక్ రహ్మాన్ డిమాండ్ చేశారు. గురువారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు జిల్లాలోని తోటల్లోని మామిడికాయలు లు విపరీతంగా రాలి రైతులకు తీవ్రనష్టం కలిగించిందన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులు వడ్లు విక్రయించిన లారీలు, బస్తాలు లేవనే సాకుతో వడ్లు కాంటాలు పెట్టకుండా అధికారులు నిర్లక్ష్యం చేసారని మండిపడ్డారు. కురిసిన వర్షానికి ధాన్యం మొత్తం తడిసిపోయి రైతులకు నష్టం కలిగించిందన్నారు. ఎటువంటి శరతులు లేకుండా దాన్యానికి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈదురు గాలులతో నష్టపోయిన రైతులుకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గుర్తుకొస్తున్నాయి..

## పదిహేనేళ్ల తర్వాత చదువులమ్మ ఒడికి

## అ'పూర్వ'విద్యార్థుల సమ్మేళనం



**వరంగల్ వాయిస్, కోహెడ :** వారంతా బాల్యమిత్రులు. ఒకేచోట చదువుకున్నారు. 2009-2010లో పదో తరగతి పూర్తయ్యాక ఎవరిదారిలో వారు వెళ్లారు.. కొందరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొందరు వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 15ఏళ్ల తర్వాత మళ్లీ చదువులమ్మ ఒడిలో కలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి చిలిపి, అల్లరిచేష్టలు, మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. వారు చదువుకున్న తరగతి గదుల్లో కూర్చొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. బాల్యమే బాగుండంటూ చర్చించుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. రోజంతా ఉల్లాసంగా గడిపారు. ఈ అపురూపమైన ఘట్టానికి సిద్ధిపేట జిల్లా కోహెడ మండలంలోని జడ్పీఎస్ఎస్ శ్రీరాములపల్లి వేదికైంది. స్నేహితులు ఒకరినొకరు ఏం చేస్తున్నారు.. ఎక్కడ ఉంటున్నారు.. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను సెల్ఫోన్లు, కెమెరాల్లో బంధిస్తూ సెల్ఫీలు దిగారు.

### చదువులమ్మ ఒడికి..

గురువులను గుర్తుంచుకొని వారిని పలకరించారు. తమకు చదువులు చెప్పిన గురువు లను శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహూకరించారు. చదువు చెప్పిన ప్రధానోపాధ్యాయుడు రాంరెడ్డితో పాటు హిందీ టీచర్ ఖలేష్, ఇంగ్లీష్ టీచర్ సత్యం, మాథ్స్ టీచర్స్ ప్రకాష్, సురేందర్ పాటు మరో 10 మంది గురువులను సత్కరించారు. పాదాభివందనం చేస్తూ ఆశీర్వచనాలు పొందారు. ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు వివిధ హోదాల్లో ఉన్నారు. కొంత మంది టీచర్లు, తదితర వృత్తుల్లో కొనసాగుతున్నారు. బిజీ లైఫ్ గడుపుతున్నప్పటికీ చిన్ననాటి స్నేహితులను కలుసుకుందామనే ఆలోచనతో గత రెండు నెలలుగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం కోసం ప్రణాళిక సిద్ధం చేశారు. ఫోన్ నంబర్లను సేకరించారు. ప్రతిఒక్కరికి ఫోన్ చేసి తప్పనిసరిగా రావాలంటూ ఆప్యాయంగా ఆహ్వానించారు. 60 మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి రావడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు రాజమౌళి, మంజుల, శంకర్, హిందీ టీచర్ మురళి, సైన్స్ టీచర్ రమాదేవి, ధర్మల్ పాల్గొనగా, విద్యార్థులు వెల్లి స్రవంతి, లక్కిడి రమ్య, ఠాకూర్ స్రవంతి, మంద మంజుల, తాళ్లపల్లి మౌనిక, పులి భాగ్యలక్ష్మి, బైరి స్వప్న, గవ్వ హరీష, నాంపెల్లి లావణ్య, అపర్ణ, వి.రవలి, తాళ్లపల్లి కల్పన, ముంజ మౌనిక, వడ్డెపల్లి మమత, చిట్యాల మహేశ్వరి, పి.జ్యోత్స్న, కే.సంధ్యారాణి, వడ్డెపల్లి రజిని, బుర్ర శ్వేత, ఏనుగుల మానస, అందె రాకేశ్, జాగిరి శ్రీను, కొమ్మిడి హరీశ్, నిమ్మకంటి దీపక్, బోయిని విష్ణువర్మ, బోయిని రత్నాకర్, సుదగోని ప్రశాంత్, కోనేటి సతీష్, సుంకె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హిట్ టాక్ దక్కించుకున్న రైడ్-2




ఇటీవలి కాలంలో బాలీవుడ్ చిత్రాలు పెద్దగా సక్సెస్ సాధించింది లేదు. ఖాన్ హీరోల సినిమాలకి కూడా ఆదరణ దక్కడం లేదు. దాంతో బాలీవుడ్ పని ఖతమైనట్టే అని అందరు అనుకుంటున్నారు. కాని ఇప్పుడు సీనియర్ హీరో అజయ్ దేవగణ్.. బాలీవుడ్‌కి ఊపిరి పోసాడు. ఆయన నటించిన రైడ్ 2 చిత్రం మంచి హిట్ టాక్ దక్కించుకోగా, తొలి రోజు బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లే రాబట్టింది. అజయ్ దేవగన్, రితేష్ దేశ్‌ముఖ్ నటించిన రైడ్ 2 చిత్రం మొదటి రోజు 18.25 కోట్ల వసూళ్లు సాధించింది. రైడ్ 2 మూవీ 2018లో వచ్చిన రైడ్‌కి సీక్వెల్ గా రూపొందింది. రైడ్ 2 చిత్రం ఐటీ– రైడ్స్ ప్రధానంగా తెరకెక్కగా, ఇందులో సౌరభ్ శుక్లా విలన్ పాత్ర పోషించారు. అదే సమయంలో, రైడ్ 2లో రితేష్ దేశ్‌ముఖ్ విలన్ పాత్రలో నటించారు. దర్శకుడు రాజ్‌కుమార్ గుప్తా రైడ్ 2 చిత్రాన్ని 48 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించగా, ఈ చిత్రానికి భూషణ్ కుమార్, అభిషేక్ పాఠక్, కృష్ణ కుమార్ నిర్మాతలుగా వ్యవహరించారు. రైడ్ 2 జోరు చూస్తుంటే మొదటి వారాంతంలోనే బ్రేక్ ఈవెన్ అవుతుందనే ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బాలీవుడ్ సినిమా ఇటీ–వల బాక్సాఫీసు వద్ద స్ట్రగుల్ అవుతున్న నేపథ్యంలో రైడ్ 2 చిత్రం ఊపు తెచ్చేలా కనిపిస్తుంది. రైడ్ 2 సినిమాకు ఏకపక్షంగా హిట్ టాక్ రావడంతో నార్త్ ఇండియాలో ప్రేక్షకుల సానుకూలంగా స్పందించారు. ఓవర్సీస్‌లో ఈ సినిమా 5 కోట్ల మేర వసూళ్లు సాధించవచ్చు అని ట్రేడ్ వర్గాలు వెల్లడిరచాయి. దాంతో ఈ సినిమా తొలి రోజు 20 నుంచి 22 కోట్ల మధ్య కలెక్షన్లు రాబట్టినట్టు– అర్థమవుతుంది.


# రెండు ఓటిటిల్లోకి ఓదెల-2





ఇటీవల విడుదలైన 'ఓదెల 2' మూవీ ఓటిటిలోకి వచ్చేసింది. తమన్నాతో పాటు హెబ్బాపటేల్, వశిష్ట ఎన్ సింహా, మురళీ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ మూవీకి డైరెక్టర్ సంపత్ నంది కథను అందించాడు. ఈ మూవీకి అశోక్ తేజ దర్శకత్వం వహించాడు. ప్రేతాత్మకు, నాగసాధువుకు మధ్య పోరాటం నేపథ్యంలో సంపత్ నంది ఈ కథను రాసుకున్నారు. ఈ నెల 17న రిలీజైన ఈ మూవీ లో ప్రతి ఒక సీన్ డైలాగ్.. భయనకం గానే ఉన్నాయి. ప్రేక్షకులు కూడా బాగా ఎంజాయ్ చేశారు. ముఖ్యంగా తమన్నా ఎంట్రీ ఇచ్చిన తర్వాత కథలో కొంత వైవిధ్యం కనిపిస్తుంది. మునుపెన్నడూ చూడని విధంగా తమన్న తనలోని కొత్త కోణాని చూపించింది. మొదటి భాగంలో కొంత అడల్ట్ కనిపించినప్పటికి.. ఈ రెండో భాగం మాత్రం చాలా డీసెంట్‌గా తీశాడు. కానీ కొంత మంది రొటీన్ స్టోరీలైన్‌తో పాటు ప్రేతాత్మతో నాగసాధువు పోరాటాన్ని పవర్‌ఫుల్‌గా చూపించలేకపోయాడు డైరెక్టర్ అంటూ కామెంట్స్ వినిపించాయి. అయినప్పటికి నాగసాధువుగా తమన్నా యాక్టింగ్‌కు మాత్రం ప్రశంసలు దక్కాయి. ఇక తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ క్షి రిలీజ్ కు సిద్ధం అయింది. ఓదెల 2 మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్నది. ఈ నెల 16 నుంచి మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు– సమాచారం. దీని గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయితే అమెజాన్ ప్రైమ్‌తో పాటు– ఆహా ఓటీటీలోనూ ఓదెల 2 మూవీ స్ట్రీమింగ్ కానుంది. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

# పద్మనాభస్వామి ఆలయం చుట్టూ నడిచే కథతో జటాధర

టాలీవుడ్ స్టార్ హీరో సుధీర్ బాబు నటిస్తున్న పాథలాజికల్, నేచురల్ థ్రిల్లర్ మూవీ 'జటాధర'. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రైన్ అంజలి, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియో సమర్పణలో కె.ఆర్.బన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా మూవీని నిర్మిస్తున్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం కథాంశంతో మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో.. బాలీవుడ్ బ్యూటీ– సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్‌లో ఆమె కనిపించబోతున్నట్లు ఆమె లుక్ చూస్తే తెలుస్తోంది. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది.. ఇక ఈ సినిమాలో విలన్ గా రోహిత్ పాఠక్ నటిస్తున్నాడు. 'ఖాకీ', 'సీటీ–మార్','సీతా రామం', 'వీర సింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య' వంటి హిట్ సినిమాల్లో తన విలనిజంతో ఆకట్టుకుని తెలుగులో బాగా పాపులర్ అయ్యాడు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమాలో కూడా ఓ విలన్ గా నటిస్తున్నాడు. అయితే తాజా సమాచారం ప్రకారం 'జటాధర' లో రోహిత్ కి భార్య పాత్రలో మహేష్ బాబు మరదలు శిల్పా శిరోద్కర్ కనిపించనుందట. ఈమె రోల్ కూడా చాలా పవర్ఫుల్‌గా ఉంటుందని సమాచారం. త్వరలోనే ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా వదిలే అవకాశం ఉంది.




# బకాసుర రెస్టారెంట్ పోస్టర్ విడుదల



కొన్ని రోజులుగా కమెడియన్ ప్రవీణ్ రెస్టారంట్‌ను ప్రారంభించనున్నారనే వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. అయితే ఇదంతా ఓ సినిమా కోసమేనని క్లారిటీ వచ్చేసింది. ఆయన ఏ బిజినెస్ ప్రారంభించడం లేదు. అది సినిమా పేరు మాత్రమే. ఈ విషయాన్ని తెలుపుతూ 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. కమెడియన్ ప్రవీణ్, వైవా హర్ష ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. శుక్రవారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా గురించి దర్శకుడు మాట్లాడుతూ.. హంగర్ కామెడీ ఎంటర్–టైనర్‌గా ఈ చిత్రం రానుందన్నారు. ప్రవీణ్ కెరీర్‌లోనే గుర్తుండిపోయే చిత్రమవుతుందన్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందన్నారు.




# పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

- వారి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది
- శాయంపేటలో కొండా లక్ష్మణ్ విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తా..
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**వరంగల్ వాయిస్, శాయంపేట :** పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పద్మశాలీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టీఆర్పీఎస్) శాయంపేట మండల అధ్యక్షుడు సామల మధుసూదన్ అధ్యక్షతన మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పద్మశాలీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన తొలి, మలి దశ పోరాటాల్లో కీలక పాత్ర పోషించడంతో పాటు తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే అన్నారు. శాయంపేట మండల కేంద్రంలో ఆయన విగ్రహ ఏర్పాటుకు తన వంతుగా సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, మినిమం వేజెస్ బోర్డ్ మెంబర్ బాసాని చంద్ర ప్రకాష్, పద్మశాలి రాష్ట్ర సంఘ నేతలు వేముల బాలరాజు, చందా మల్లయ్య, దుస్స శివశంకర్, అప్పం శ్రీనివాసరావు, కొండా పద్మ, గుజ్జ రాజేశ్వరి, ఎలుగం లీలావతి, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, రాపూలు వీర మోహన్, బిల్లా యాదగిరి తదితరులు ప్రసంగిస్తూ పద్మశాలి కులస్తులంతా ఐక్యత, సంఘటితతంతో ముందుకు వెళ్లాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ విషయంలో పద్మశాలి మండల కమిటీ పేదలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంజి శ్రీనివాస్, కందగట్ల రవి, గాదె శంకరయ్య, దాసరి భిక్షపతి, సామల రవీందర్, రంగు శ్రీధర్, గుర్రం అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పద్మశాలి కులస్తులు తరలివచ్చారు. సామల మధుసూదన్ వారి మండల కమిటీ పదవీ ప్రమాణ స్వీకారోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. బాసాని చంద్రప్రకాష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అతిధులందరినీ శాలువలతో ఘనంగా సన్మానించారు.



# పోలీస్ కుటుంబాలకు భద్రత చెక్కుల పంపిణీ

**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ పలు కారణాలతో గత సంవత్సరం మరణించిన కానిస్టేబుల్ నర్సింహా స్వామి కుటుంబానికి రూ.7,36,830, మరో కానిస్టేబుల్ కిరణ్ కుమార్ కుటుంబానికి రూ.5.87 లక్షలు భద్రత విభాగం మంజూరు చేసిన చెక్కులను శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మరణించి పోలీస్ సిబ్బంది కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏఓ రామకృష్ణ స్వామి, సూపరింటెండెంట్ రామాదేవి తదితరులు పాల్గొన్నారు.

# శుభ పరిణామం

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దాసి రాందేవ్



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** దేశ వ్యాప్తంగా కుల గణనకు కేంద్రం అంగీకారం తెలుపడం శుభ పరిణామమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దాసి రాందేవ్ అన్నారు. రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి దేశానికి రోల్ మాడల్ గా నిలిచారన్నారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టడం ద్వారా పార్టీకి ప్రజల్లో ఇమేజ్ పెరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం, ఎస్సీ వర్గీకరణతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా జీవిస్తున్నారని రాందేవ్ అభిప్రాయ పడ్డారు.

# కష్టంతో కాదు.. ఇష్టంతో చదవాలి

- పాఠశాలలోనే సంస్కారం అలవర్చుకోవాలి
- విద్య బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**వరంగల్ వాయిస్, ములుగు :** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. పాఠశాల స్థాయిలోనే ప్రతి ఒక్కరూ సంస్కారం అలవచ్చుకోవాలన్నారు. విద్య, వైద్యాన్ని అనుకున్న స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్మీడియట్, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గిరిజన విద్యార్థుల అభినందన సభను ఐటీడీపీఓ చిత్ర మిశ్రా అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఎనిమిదవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయమైనప్పటికీ రానున్న పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని కోరారు. ఉన్నత చదువులు చదివిన విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందినప్పటికీ గిరిజన ప్రాంతాలలో అక్షరాస్యత పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. పట్టుదలతో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు సైతం తాము సాధించే విద్యను ఎంచుకోవాలని, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారికి ప్రత్యేకంగా



స్కాలర్ షిప్ లు అందిస్తున్నామని వివరించారు. ఎంత చదివినా విద్యార్థులు ఆత్మగౌరవం, ఇతరులను గౌరవించడం నేర్చుకోవాలని, ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని విద్యని అభ్యసించాలని మంత్రి అన్నారు. ముందుగా జిల్లాలోని తాడ్వాయి, జగ్గన్నపేట ఆశ్రమ జూనియర్ కళాశాలలో 22 మంది లెక్చరర్లకు గత మూడు సంవత్సరాల నుంచి వేతనాలు రాక ఇబ్బందులు పడుతుండగా మంత్రి ప్రత్యేక చొరవ చూపి పెండింగ్ జీతాన్ని ఇప్పించినందుకు కృతజ్ఞతగా మంత్రి సీతక్కను లెక్చరర్లు సన్మానించారు. అనంతరం జిల్లాలోని ఆశ్రమ పాఠశాల హాస్టల్ లలో విద్యనభ్యసించి 541 మార్కులు పొంది టాపర్లుగా నిలిచిన 12 మంది విద్యార్థులను మంత్రి శాలువాతో సన్మానించారు. ఐటీడీఏ పరిధిలో డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీమ్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న తొమ్మిది మంది గిరిజనులకు డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చి లైట్ మోటార్ వెహికల్ లెర్నింగ్ లైసెన్స్ మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, డీడీ పోచం, ఎస్ఓ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, లెక్చర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com